ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం

వ్యవసాయ వాతావరణ పరిశోధన కేంద్రం

వ్యవసాయ పరిశోధన సంస్థ, రాజేంద్రనగర్, హైదరాబాద్.

బులెటిన్ నెం. XXXV/93/2024

రాష్ట్ర రైతాంగానికి

వాతావరణ ఆధారిత వ్యవసాయ సలహాలు

తేది: 20.11.2024 (బుధవారం) నుండి 24.11.2024 (ఆదివారం) వరకు

గ్రామీణ కృషి మౌసమ్ సేవ పథకం (GKMS Project)

భారత వాతావరణ శాఖ, న్యూఢిల్లీ.

**గత మూడు రోజుల వాతావరణం:**

గడిచిన మూడు రోజులలో రాష్ట్రంలో వాతావరణం ప్రధానంగా పొడిగా ఉంది. పగటి ఉష్ణోగ్రతలు 28 నుండి 35 డిగ్రీల సెల్సియస్ మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 12 నుండి 24 డిగ్రీల సెల్సియస్ గా నమోదయ్యాయి.

**రాబోవు ఐదు రోజుల వాతావరణ విశ్లేషణ (ఈరోజు మధ్యాహ్నం 1300 గంటల ఆధారంగా):**

హైదరాబాద్ వాతావరణ కేంద్రం వారు అందించిన సమాచారం ప్రకారం రాబోవు ఐదు రోజులలో వాతావరణం ప్రధానంగా పొడిగా ఉండవచ్చును. పగటి ఉష్ణోగ్రతలు 29 నుండి 32 డిగ్రీల సెల్సియస్ మధ్య మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 12 నుండి 21 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదుకావచ్చు.

## వాతావరణ ఆధారిత వ్యవసాయ సలహాలు

- వేరుశనగ, బొబ్బర్లు పంటలను నవంబర్ 30వ తేదీ వరకు నాణ్యమైన విత్తనమును వినియోగించుకొని విత్తుకోగలరు.
- మినుములు మరియు పెసర పంటలను డిసెంబర్ 10వ తేదీ వరకు నాణ్యమైన విత్తనమును వినియోగించుకొని విత్తుకోగలరు.
- మొక్కజొన్న, జొన్న మరియు ప్రొద్దుతిరుగుడు పంటలను డిసెంబర్ 31వ తేదీ వరకు నాణ్యమైన విత్తనమును వినియోగించుకొని విత్తుకోగలరు.
- భాస్వరం రసాయనిక ఎరువును విత్తే సమయంలో మాత్రమె వేసుకోవాలి. నూనె గింజల పంటలలో భాస్వరంను సింగల్ సూపర్ పాస్ఫేట్ రూపంలో వేసుకోవడం వలన భాస్వరం తో పాటుగా కాల్షియం మరియు గంధకం పోషకాలు లభ్యంకావడం వలన గింజలో నూనె శాతం మరియు గింజ బరువు పెరిగి అధిక దిగుబడులు పొందవచ్చును.

**వరి**

- యాసంగి వరి నారుమళ్ళను నవంబర్ 15వ తేదీ నుండి డిసెంబర్ 10వ తేదీ మధ్యలో పోసుకోవాలి.
- తెలంగాణా జిల్లాల్లో రాత్రి ఉష్ణోగ్రతలు తక్కువగా నమోదైనట్లైతే వరి నారుమడిలో చలి ప్రభావం తగ్గించి నారు ఎదుగుదలకు
  - పాలిథీన్ షీట్లతో నారుమడిని రాత్రిళ్ళు కప్పి ఉదయం వేళల్లో తీసివేయాలి.
  - ప్రతి రోజు ఉదయం నారుమడి నుండి నీటిని తీసివేయాలి మరియు వెంటనే నీరు పెట్టవలెను.
  - ఎకరా పొలానికి సరిపడే నారుమడికి 2 కిలోల యూరియా పైపాటుగా నారువిత్తిన 10-15 రోజుల్లో చల్లాలి.

**ప్రత్తి**

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు ప్రత్తిలో ప్రత్తిలో గులాబి రంగు పురుగు ఆశించుటకు అనుకూలం. నివారణకు 2మి.లీ. ప్రోఫెనోఫాస్ లేదా 2.5మి.లీ. క్లోర్ పైరిఫాస్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

**మొక్కజొన్న**

- మొక్కజొన్నలో కత్తెర పురుగు నివారణకు 0.4 మి.లీ. క్లోరంట్రానిలిప్రోల్ లేదా 0.5 మి.లీ. స్పైనటోరం మందును లీటరు నీటికి కలిపి ఆకుల సుడులు తడిచేలా పిచికారి చేయాలి.

**కంది**

- కందిలో ఆకుచుట్టు పురుగు గమనించడమైనది. నివారణకు 1.6 మి.లీ. మొనోక్రోటోఫాస్ లేదా 2 మి.లీ. క్వినాల్ఫాస్ 2.5 మి.లీ. క్లోరోపైరిఫాస్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- కందిలో శనగపచ్చ పురుగు నివారణకు, ఈ క్రింది సమగ్ర యాజమాన్య పద్ధతులను పాటించాలి.
    - శనగ పచ్చ పురుగు లార్వాలను తినుటకు అనుగుణంగా ఎకరాకు 10-15 పక్షి స్థావరాలను ఏర్పరచాలి.
    - శనగ పచ్చ పురుగుల ఉనికిని గమనించుటకు ఎకరాకు 4 లింగాకర్షక బుట్టలను అమర్చాలి.
    - పురుగు గ్రుడ్లు, తొలిదశ లార్వాల నివారణకు, 5 శాతం వేపగింజల కషాయాన్ని పిచికారి చేయాలి.
    - ఉధృతి తక్కువగా ఉన్నప్పుడు 1.5గ్రా. ఎసిఫేట్ లేదా 2మి.లీ. క్వినాల్ ఫాస్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

**వేరుశనగ**

- వేరుశనగలో టిక్కాఆకుమచ్చ తెగులు గమనించడమైనది. నివారణకు 1.0 మి.లీ. టేబ్యుకోనజోల్ లేదా 2 గ్రా. క్లోరోథాలోనిల్ మందును లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.
- వేరుశనగలో ఆకుముడత పురుగు గమనించడమైనది. నివారణకు 2.5మి.లీ. క్లోరిపైరిపాస్ లేదా 1.5గ్రా. ఎసిఫేట్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- వేరుశనగలో పొగాకు లద్దె పురుగు గమనించడమైనది. నివారణకు,
    - జల్లెడ ఆకులు ఏరి పురుగులను నాశనం చేయాలి.
    - ఎకరానికి 10-15పక్షి స్థావరాలను ఏర్పర్చుకోవాలి.
    - పురుగులు చిన్నవిగా ఉన్నప్పుడు 5శాతం వేపగింజల కషాయం పిచికారి చేయాలి.
    - ఎదిగిన లార్వా నివారణకు 1మి.లీ. నోవాల్యూరాన్ లేదా 0.2మి.లీ. ఫ్లూబెండమైడ్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

## మిరప

- **మిరపలో కొమ్మ ఎండు మరియు కాయకుళ్ళు తెగులు గమనించినట్లయితే, నివారణకు 3 గ్రా. కాపర్ ఆక్సీక్లోరైడ్ లేదా 2.5 గ్రా. మాంకోజెబ్ లేదా 1 మి.లీ. ప్రోపికోనజోల్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.**
- **మిరపలో కోయినోఫోర కొమ్మకుళ్ళు తెగులు గమనించడమైనది. నివారణకు, 3 గ్రా. పైరాక్లోస్ట్రోబిస్ + మెటిరామ్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.**

## టమాట

- టమాటలో పచ్చదోమ మరియు తామర పురుగులు గమనించడమైనది. నివారణకు, 2.0మి.లీ. ఫిప్రోనిల్ లేదా 1.5గ్రా. ఎసిఫేట్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

## పసుపు

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు పసుపులో దుంప, వేరుకుళ్ళు తెగులు ఆశించుటకు అనుకూలం. నివారణకు 2.5గ్రా. మేఫేనోక్షమ్ మరియు మ్యాంకోజేబ్ లేదా 2గ్రా. కాప్టాన్ లేదా 3గ్రా. కాపర్ఆక్సీక్లోరైడ్ మందును మొక్కల మొదళ్ళు తడిచేలా పోయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు పసుపులో దుంప తొలుచు ఈగ ఆశించుటకు అనుకూలం. ముందు జాగ్రత్త చర్యగా ఎకరాకు 100కిలోల వేప పిండిని మొక్కల మధ్య వేయాలి.

## బత్తాయి

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు బత్తాయిలో ఆకుముడత పురుగు ఆశించుటకు అనుకూలం. ముందు జాగ్రత్త చర్యగా నివారణకు, 5మి.లీ. వేపనూనెను లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. పురుగు ఉధృతి అధికంగా ఉన్నప్పుడు 1.5మి.లీ. ప్రొఫెనోఫాస్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు బత్తాయిలో గజ్జి తెగులు ఆశించుటకు భాగా అనుకూలం. నివారణకు
  - తెగులు సోకినా కొమ్మలను, ఆకులను కత్తిరించి కాల్చివేయాలి.
  - 30 గ్రా. కాపర్ ఆక్సి క్లోరైడ్ + 1గ్రా. స్ట్రెప్టోసైక్లిన్ పది లీటర్ల నీటికి కలిపి పిచికారి చేయాలి.

సీనియర్ శాస్త్రవేత్త (అగ్రానమి)& అధిపతి